క్లుప్తంగా

పేకాట శిబిరంపై పోలీసుల దాడి

ఏడుగురిపై కేసు నమోదు



ఏటూరునాగారం: మండలంలోని రామన్నగూడెం గ్రామంలోని బండారి సమ్మయ్య ఇంటి వద్ద పేకాట ఆడుతున్నారనే సమాచారంతో ఎస్సై రాజ్‌కుమార్ సిబ్బందితో కలిసి శుక్రవారం దాడి చేశారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుంచి రూ.2150 నగదు, 52 పేక ముక్కలను స్వాధీనం చేసుకున్నారు. కందికర్ల రమేశ్, తుమ్మల కృష్ణ, ఆకునూరి వెంకటేశ్వర్లు, పల్నాటి పోషాలు, జేజేల నరేష్, బోట కృష్ణ, బండారి సమ్మయ్యలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రైనీ ఎస్సైలు నరేష్, రచిత్ర, కానిస్టేబుల్ ధృవ, విక్రమ్ పాల్గొన్నారు.

దొంగతనానికి పాల్పడిన నలుగురి రిమాండ్

ములుగు రూరల్: మండలంలోని జంగాలపల్లి క్రాస్ రోడ్డులో నూతనంగా నిర్మించే ఇంటి వద్ద నుంచి సెంట్రింగ్ ప్లేట్స్ దొంగిలించిన నిందితులను రిమాండ్ తరలించినట్లు ఎస్సై వెంకటేశ్వర్‌రావు తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 17న రాత్రి హెచ్‌పీ గ్యాస్ గోదాం సమీపంలో ఇంటి నిర్మాణం నుంచి 40 సెంట్రిగ్ ప్లేట్లు దొంగిలించి ఆటోలో తరలించారు. జగన్, పోతుగంటి రాజు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న క్రమంలో జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల ఆధారంగా నిందితులను పట్టుకున్నారు. ఈ మేరకు కుడుముల రాజు, మహ్మద్ ఇంతియాస్, బోసలే ప్రశాంత్, మునిగే రాజు అనే నలుగురు వ్యక్తులను రిమాండ్‌కు తరలించారు.

వ్యక్తి ఆత్మహత్య

ములుగు రూరల్: పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని జగ్గన్నపేటలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. జగ్గన్నపేట గ్రామానికి చెందిన గుండబోయిన చిన్నరాజయ్య (42) వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్నాడు. రాజయ్య కడుపునొప్పి భరించలేక పురుగుల మందుతాగాడు. పురుగుల మందు తాగి పెట్టెం రామయ్య కిరాణం వద్ద రాజయ్య పడి ఉండగా గమనించిన వారు ములుగు ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో రాజయ్యకు ప్రథమచికిత్స అందించి వరంగల్‌లోని ఎంజీఎంకు తరలిస్తున్న క్రమంలో మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడి భార్య సుజాత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్వర్‌రావు తెలిపారు.

మద్యానికి బానిసై ఇద్దరు..

ఎస్‌ఎస్‌తాడ్వాయి: మద్యానికి బానిసై ఇద్దరు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని కాటాపూర్, పంబపూర్ గ్రామాల్లో చోటు చేసుకుంది. ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని కాటాపూర్ గ్రామానికి చెందిన మద్యానికి బానిసై నర్సింహయ్య ఈనెల 15న పరుగుల మందు తాగాడు. కాగా వరంగల్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. అలాగే పంబపూర్ గ్రామానికి చెందిన నాలి నాగేశ్వర్‌రావు మద్యానికి బానిసై ఇంట్లో ఉరివేసుకుని శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నాడు. వారి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు



గాయాలపాలైన నరేందర్

మంగపేట: రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలైన సంఘటన మండలంలోని వాడగూడెం పంచాయతీ పరిధిలోని పాలాయిగూడెం సమీపంలో చోటు చేసుకుంది. సంఘటన వివరాల ఇలా ఉన్నాయి.. మండలంలోని బ్రాహ్మణపల్లి పంచాయతీ పరిధిలోని పెరకలకుంట గ్రామానికి చెందిన మడకం నరేందర్, రమ్య దంపతులు వారి కుమారుడితో ద్విచక్ర వాహనంపై మంగపేటకు వెళ్లి తిరిగి ఇంటికి వెళ్తున్నారు. మార్గమధ్యలోని పాలాయిగూడెం సమీపంలోని ఏటూరునాగారం–బూర్గంపాడు ప్రధాన రోడ్డు పక్కన ఉన్న ఇసుక యార్డు నుంచి లోడుతో వస్తున్న లారీ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో నరేందర్, రమ్య ఇద్దరికి కాళ్లు విరిగి తీవ్రంగా గాయపడగా వారి నాలుగేళ్ల కుమారుడు రసూల్‌కు స్వల్ప గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన బాధితులను 108లో ఏటూరునాగారం ఏరియా ఆస్పత్రికి తరలించారు.



గాయాలపాలైన రమ్య

గుట్టుగా గుట్కా దందా!

- బానిసలు అవుతున్న యువత
- అక్రమ సంపాదనే లక్ష్యంగా వ్యాపారం
- వివిధ ప్రాంతాల నుంచి రహస్యంగా రవాణా
- నామమాత్రంగా అధికారుల దాడులు



కన్నాయిగూడెం : మండలంలో ప్రభుత్వ నిషేధిత గుట్కా, అంబర్, పాన్ పరాగ్‌తో పాటు మరో కొన్ని నిషేధిత వస్తువుల వ్యాపారం విచ్చలవిడిగా సాగుతోంది. ప్రభుత్వం నిషేధం ప్రకటించినప్పటికీ వాటిని అరికట్టడంతో అధికారులు విఫలమయ్యారు. దీంతో అక్రమ సంపాదనకు అలవాటు పడిన వ్యాపారస్తులు రహస్య ప్రాంతాల ద్వారా వ్యాపారాన్ని కొనసాగిస్తూ అధిక ఆదాయాన్ని సొమ్ము చేసుకుంటున్నారు. రాత్రి సమయంలో రవాణా చేస్తూ కిరాణ షాపులలో క్రయవిక్రయాలు సాగిస్తున్నట్లు మండల ప్రజలు బాహాటంగానే అనుకుంటున్నారు. యువత వాటికి బానిసై, క్యాన్సర్, గుండె జబ్బులవంటి వ్యాధులకు బలవుతున్నారు. అధికారులు ప్రత్యేక చొరవ చూపి వాటిని నివారించాలని మండల ప్రజలు కోరుతున్నారు

పొరుగు రాష్ట్రాలు, జిల్లాల నుంచి రహస్యంగా రవాణా

మండలంలోని కొందరు వ్యక్తులు అక్రమ సంపాదనే లక్ష్యంగా చేసుకొని భూపాలపల్లి, వరంగల్, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ ప్రాంతాల నుంచి అంబర్, గుట్కాలు, పాన్ పరాగ్, గుడాక్, వంటివి రాత్రి సమయంలో బైక్‌ల ద్వారా రవాణా చేస్తున్నారు. అదే అదునుగా తీసుకుంటున్న వ్యాపారస్తులు పోలీసుల కళ్లు కప్పి దందాను కొనసాగిస్తున్నారు.

వ్యాపారుల అక్రమ సంపాదన

ప్రభుత్వ నిషేధిత వస్తువులను వ్యాపారం చేస్తున్న అక్రమ వ్యాపారస్తులు ఎంఆర్‌పీ కంటే ఐదు, ఆరు రెట్లు ఎక్కువకు అమ్మి సొమ్మును పోగు చేసుకుంటున్నారు. బానిసైన యువకులు అనేక వ్యాధుల బారిన పడి ప్రాణాలను సైతం పోగొట్టుకుంటున్నారు.

దాడులు చేస్తున్నాం..



మండలంలో కొంత మంది షాపుల్లో అంబబర్, గుట్కా, పాన్‌పరాగ్ వంటి నిషేధిత వస్తువులు అమ్ముతున్నట్లు సమాచారం అందిన వెంటనే దాడులు చేస్తున్నాం. ఎవరైనా అమ్మినట్లు తెలిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం.

– వెంకటేశ్, ఎస్సై కన్నాయిగూడెం

నానో యూరియాపై రైతులకు అవగాహన



అవగాహన కల్పిస్తున్న నవీన్

వెంకటాపురం(కె): నానో యూరియా వాడకంపై రైతులకు మండల వ్యవసాయ అధికారి నవీన్ శుక్రవారం మండలంలోని పలు గ్రామాల్లో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నానో యూరియా వాడకం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడులు సాధించవచ్చునని తెలిపారు.

ప్రభుత్వ భూములను కాపాడాలి



మాట్లాడుతున్న పూనెం సాయి

వెంకటాపురం(కె): ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం కాకుండా అధికారులు కాపాడాలని గొండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో గొండ్వానా సంక్షేమ పరిషత్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గ్రామ కంఠం భూములపై ఐటీడీఏ అధికారులు సర్వే నిర్వహించాలని అన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని వెంచర్ల వ్యాపారం చేస్తున్నారని ఈ విషయం అధికారులకు తెలిసిన చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైన అధికారులు ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ప్రతాప్, సూర్యనారాయణ, మునేశ్వరావు తదితరులు ఉన్నారు.

ప్రజలు జాగ్రత్తలు పాటించాలి

- వైద్యాధికారి యమున



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి యమున

మంగపేట: వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల భారిన పడకుండా ప్రజలు ఆరోగ్య జాగ్రతలు తప్పక పాటించాలని చుంచుపలి పీహెచ్‌సీ వైద్యాధికారి యమున అన్నారు. మండలంలోని మల్లూరు గ్రామ పంచాయతీ పరిధిలోని మామిడిగూడెంలో వైద్యాధికారి యమున ఆధ్వర్యంలో శుక్రవారం వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 42 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఇద్దరు జ్వరపీడితులను గుర్తించి వారికి రక్త పరీక్షలు చేసి మందులను పంపిణీ చేశారు. అనంతరం సీజనల్ వ్యాధులు, పరిసరాలు, వ్యక్తిగత పరిశుభ్రతపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రధానంగా జనావాసాల పరిసరాల్లో చెత్త చెదారం లేకుండా చూసుకోవాలని, మురుగు నీరు, వర్షపునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. కాచి చల్లార్చిన నీటిని తాగాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌వి పద్మ, ఏఎన్ఎం సీతమ్మ, ఆశాకార్యకర్త సాంభలక్ష్మి పాల్గొన్నారు.

ఉపాధి పనులు వినియోగించుకోవాలి

- డీఆర్‌డీఓ శ్రీనివాస్



మంగపేట: బోరునర్సాపురంలో పనులు పర్యవేక్షిస్తున్న డీఆర్‌డీఓ శ్రీనివాస్

మంగపేట: గ్రామాల్లో వివిధ అభివృద్ధి పనులను చేపట్టేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతర కార్యక్రమాన్ని ప్రజలు వినియోగించుకోవాలని డీఆర్‌డీఓ ఎం.శ్రీనివాస్ అన్నారు. మండలంలోని బోరునర్సాపురం, చెరుపల్లిలో పనుల జాతర కార్యక్రమంలో భాగంగా మేకల షెడ్డు, పశువుల షెడ్డుకు భూమి పూజ నిర్వహించి ఈజీఎస్ ఏపీఓ అంకూస్‌తో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పథకంద్వారా మొత్తం 266 పనులు చేర్చినటట్లు తెలిపారు. అనంతరం గ్రామసభ నిర్వహించి ఉపాధిహామీ పథకంలో అత్యధిక పనిదినాలు చేసిన కూలీలు, దివ్యాంగులు, పంచాయతీ సిబ్బందిని సన్మానించారు. ఎంపీఓ పాదిళ్ల శ్రీనివాస్, ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌ఎస్‌తాడ్వాయి: ప్రభుత్వ పథకాలను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కల్యాణి అన్నారు. పనుల జాతర కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో ఉపాధి హామీ పథకం కింద పశువుల షెడ్డు నిర్మాణానికి డీపీఓ దేవరాజుతో కలిసి కల్యాణి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఉపాధి పథకం ద్వారా గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసేందుకు పనుల జాతర కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని తెలిపారు. స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామసభకు డీపీఓ దేవరాజు హాజరై ఉపాధి పథకంలోని అభివృద్ధి పనుల వివరాలను ప్రజలకు వివరించారు. ఈసందర్భంగా వంద రోజులు ఉపాధి పనులు పూర్తి చేసిన బంగారు శ్రీరాములను డీపీఓ దేవరాజు శాలువాలతో సన్మానించి అభినందించారు. ఎంపీడీఓ సుమనవాణి, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, టెక్నికల్ అసిస్టెంట్ రాజుకుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్, ఫీల్డ్ అసిస్టెంట్ రఘుపతి పాల్గొన్నారు.

కన్నాయిగూడెం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉపాధిహామీ పనుల జాతర గ్రామ సభలు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో నిర్వహించారు. ఏటూరులో ఉపాధి పనుల జాతరలో మండల ప్రత్యేక అధికారి ఏపీడీ వెంకటనారాయణ పాల్గొని కోళ్ల ఫాంను ప్రారంభించారు.

వాజేడు: పనుల జాతర కార్యక్రమాన్ని మండలంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ శ్రీకాంత్ నాయుడు ప్రారంభించారు. గ్రామ పంచాయతీల్లో నిబద్ధతతో పని చేసిన సిబ్బందిని సన్మానించారు.

సీఎంఆర్‌ఎఫ్ పేదలకు వరం

- మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ కల్యాణి



చెక్కులు పంపిణీ చేస్తున్న రేగ కల్యాణి

ఎస్‌ఎస్‌తాడ్వాయి: సీఆర్‌ఎఫ్ పేదలకు వరం అని ములుగు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కల్యాణి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను ఆమె పంపిణీ చేసి మాట్లాడారు. ప్రభుత్వ పథకాలను అర్హులందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, గౌరవ అధ్యక్షుడు అనంతరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పులి సంపత్, మాజీ పీఏసీఎస్ చైర్మన్ పాక సాంబయ్య, మాజీ సర్పంచులు ఇర్ప సునీల్, నరసింహస్వామి, ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకన్న, మాజీ ఎంపీటీసీ భత్తిని రాజు, గ్రామ కమిటీ అధ్యక్షుడు పాక రాజేందర్, నాయకులు శ్రీనివాస్, బండారి చంద్రయ్య పాల్గొన్నారు.

సన్మానం



పీజీ హెచ్‌ఎంలను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

మంగపేట: మండలంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలకు పీజీ హెచ్‌ఎంలుగా పదోన్నతి పొంది విధుల్లో చేరిన హెచ్‌ఎంలను గెజిటెడ్ హెడ్ మాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం శాలువాతో సత్కరించి సన్మానించారు. మండలంలోని రాజుపేట జెడ్పీ పాఠశాలలో శ్రీలక్ష్మి, తిమ్మంపేటలో భిక్షం, నర్సింహాసాగర్‌లో సూర్యనారాయణ ఇటీవల పీజీ హెచ్‌ఎంలుగా పదోన్నతి పొంది హెచ్‌ఎంలుగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మేనక ఆధ్వర్యంలో కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కేజీబీవీ స్పెషలాఫీసర్ పాయం భాగ్యలక్ష్మి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, బాలాజీ, సత్యనారాయణ, నాగేశ్వర్‌రావు, ప్రేమ్‌కుమార్, రాజు, సూక్య, కర్షుడు, వీరనారాయణ, ఎంఆర్‌సి సిబ్బంది శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

‘రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం’

- కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి విక్రాంత్



మాట్లాడుతున్న విక్రాంత్

వాజేడు: కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తుందని కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకర్ల పూడి విక్రాంత్ ఆరోపించారు. మండల కేంద్రంలో పార్టీ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో ప్రతిపక్షాలను నిర్వీర్యం చేసే చట్టాలను ఎన్డీఏ ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టిందన్నారు. రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా ఇలాంటి కఠిన చట్టాలను మోదీ ప్రభుత్వం తీసుకురావడం బాధాకరమన్నారు. ఈ సమావేశంలో చింతా కార్తీక్ తదితరులు ఉన్నారు.

వేడుకలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి



గోవిందరావుపేట: మాట్లాడుతున్న సీఐ దయాకర్

గోవిందరావుపేట: గణేష్ నవరాత్రి ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పస్రా సీఐ దయాకర్ అన్నారు. మండలకేంద్రంలో శుక్రవారం పీస్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి వివాదాలకు తావివ్వకుండా భక్తి శ్రద్ధలతో ఉత్సవాలు నిర్వహించాలన్నారు. డీజేలకు అనుమతి లేదని, ఎవరైన నిభందనలను అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్సై కమలాకర్, వివిధ మతాలకు చెందిన శాంతి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వాజేడు/వెంకటాపురం(కె)/మంగపేట: వినాయక చవితి నవరాత్రులను ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని ఎస్సైలు జక్కు ల సతీశ్, కొప్పుల తిరుపతి, టీవీఆర్ సూరి అన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్‌లో పీస్ కమిటీ సమావేశాలు వేర్వేరు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు నవరాత్రి ఉత్సవాల్లో డీజేలు పెట్టవద్దని, నిబంధనలు పాటించాలని తెలిపారు. నవరాత్రుల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావివ్వొద్దన్నారు.

జాతరకు నిధుల కేటాయింపుపై హర్షం



గోవిందరావుపేట: సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రుల చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

ములుగు రూరల్: మేడారం సమ్మక్క–సారలమ్మ జాతర నిర్వాహనకు ప్రభుత్వం కేటాయించిన నిధులపై కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లాకేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి , మంత్రి డాక్టర్ సీతక్క చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం మేడారం జాతర నిర్వహణను పట్టించుకోలేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆదివాసీ గిరిజన జాతర సమ్మక్క–సారలమ్మ జాతరకు రూ.150 కోట్లు కేటాయించి భక్తుల సౌకర్యార్థం పనులు చేపడుతుందని అన్నారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ బానోత్ రవిచందర్, ములుగు పట్టణ అధ్యక్షుడు చింత నిప్పుల భిక్షపతి, మండల పాల్గొన్నారు.

గోవిందరావుపేట: మేడారం జాతరకు రూ.150 కోట్లు నిధులు మంజూరు చేసినందు కు మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు సీతక్క, కొండ సురేఖ చిత్రపటాలకు కాంగ్రెస్ నాయకులు క్షీరాభిషేకం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ మాట్లాడు తూ.. 2026లో నిర్వహించే మేడారం జాతరలో శాశ్వత నిర్మాణ పనులకు గాను పెద్ద ఎత్తున ని ధులు మంజూరు చేయడం సంతోషం అన్నా రు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

న్యాయం చేయాలి

ములుగు రూరల్: తన పత్తి పంటను అడవి ప ందులు నాశనం చేశాయని మండల పరిధిలోని రామయ్యపల్లి గ్రామానికి చెందిన రైతు అమర్‌సింగ్ శుక్రవారం తెలిపారు. తాను 20 ఎకరా ల్లో పత్తి పంట సాగు చేశానని గురువారం రా త్రి అడవి పందులు దాడి చేసి ఎకరం పత్తి పంటను నాశనం చేశాయని తెలిపారు. అటవీశాఖ అధికారులు పంట నష్టాన్ని పరిశీలించి తనకు న్యాయం చేయాలని కోరాడు.

ఉన్నత స్థాయికి చేరుకోవాలి

ములుగు రూరల్: విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలని సీఐ సురేష్‌కుమార్ అన్నారు. జిల్లా కేంద్రంలోని గిరిజన సంక్షేమ బాలుర వసతి గృహం విద్యార్థులతో కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని అన్నారు. విద్యార్థులకు వాలీబాల్ కిట్‌లను అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై వెంకటేశ్వర్‌రావు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలి



పరామర్శిస్తున్న నాయకులు

ఎస్‌ఎస్‌తాడ్వాయి: మండలంలోని బంధాల గ్రామంలో వర్షానికి ఇల్లు కూలిపోయిన కాంతరావు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని బీఆర్‌ఎస్ పార్టీ మాజీ సర్పంచ్ మోహన్‌రావు, మాజీ వైస్ ఎంపీపీ పాయం నర్సింగారావు డిమాండ్ చేశారు. శుక్రవారం బాధిత కుటుంబాన్ని వారు పరామర్శించి కూలిన ఇల్లును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లు కూలిపోయిన బాధిత కుటుంబాన్ని ఇప్పటి వరకు అధికారులు సందర్శించలేదన్నారు. ప్రభుత్వం స్పందించి ఇల్లు మంజూరు చేయడంతోపాటు తక్షణ ఆర్థిక సాయం అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాలి రమేశ్, వెంకటేశ్వర్లు, సీతారాములు, బుచ్చయ్య పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్ నాయకుల పరామర్శ



పరామర్శిస్తున్న లక్ష్మణ్‌బాబు

ఎస్‌ఎస్‌తాడ్వాయి: మండలంలోని కాటాపూర్ గ్రామానికి చెందిన పూజారి నరసింహయ్య, ఇందావు తోరమ్మ, రామేండ్ల జస్వంత్, ఓదినపత్రిక విలేకరి తమ్మల సమ్మయ్య, జగ్గారానికి చెందిన నాలి నాగేశ్వర్‌రావు ఇటీల మృతి చెందారు. దీంతో బాధిత కుటుంబాలను బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు శుక్రవారం పరామర్శించారు. ఆయన వెంట గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ గోవింద్‌నాయక్, ఆత్మ మాజీ చైర్మన్ దుర్గం రమణయ్య, మండల అధ్యక్షుడు దండుగుల మల్లయ్య, మాజీ సర్పంచులు గౌరమ్మ, పులి నర్సయ్య, మాజీ కోఆప్షన్ సభ్యుడు దిలావర్‌ఖాన్, నాయకులు దిడ్డి మోహన్‌రావు, కొండూరి నరేష్, సయ్యద్‌హుస్సైన్, నర్సింగారావు పాల్గొన్నారు.

పురుషోత్తంను ఫోన్‌లో పరామర్శించిన కేటీఆర్

మండలంలోని పంబపూర్ గ్రామానికి చెందిన పార్టీ నాయకుడు పులుసం పురుషోత్తానికి లివర్ సమస్య రావడంతో ఇటీవల సర్జరీ అయింది. దీంతో ఆయనను జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు పరామర్శించారు. అలాగే బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు ఫోన్ ద్వారా పురుషోత్తం పరిస్థితిని వివరించగా ఆయన ఫోన్‌లో మాట్లాడి పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నట్లు లక్ష్మణ్‌బాబు తెలిపారు.

అధికారుల సూచనలు పాటించాలి



నారు మడులను పరిశీలిస్తున్న ఏఓ మహేశ్

కన్నాయిగూడెం: రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని మండల వ్యవసాయ అధికారి మహేశ్ అన్నారు. మండలంలోని తుపాకులగూడెం, లక్ష్మీపురం గ్రామాల్లోని మిరప నారు మడులను ఆయన శుక్రవారం పరిశీలించి మాట్లాడారు. వారం రోజుల నుంచి మండలంలో విస్తారంగా వర్షాలు కురవడంతో నారుకు తెగుళ్లు సోకే అవకాశం ఉందన్నారు. రైతులు జాగ్రత్తలు పాటించాలని పలు సూచనలు చేశారు.

ఆర్థికసాయం అందజేత



వాజేడు: మండల పరిధిలోని ఇప్పగూడెమ గ్రామానికి చదిన మొడెం వంశీ దేశం తరుపున పవర్ వెయిట్ లిఫ్టింగ్ పోటీలకు ఈ నెల 24న వెళ్లాల్సి ఉంది. ఈ క్రమంలో తమ వంతు సాయంగా వంశీ బంధువు నాగరాజుకు జిల్లా ఆదివాసీ మహిళ శక్తి నాయకురాళ్లు శుక్రవారం రూ.పదివేల ఆర్థిక సాయం అందించారు. బడె సులోచన, ఈసం ఇందు తదిరులు ఉన్నారు.